వారు మొదట చేసినదేమనగా, ఒక ఆడ పందికొక్కు యొక్క పెరుగుదలనుండు ఒకరసమునకు ఉద్రేకము కలిగించిరి. అప్పుడు ఇట్యూటరీ గ్రంథి అను మెదడులోని పోషక గ్రంథినుండి హార్మోన్ ప్రొలాక్-ఏ (Hormone prolan-A) అనునది విడుదలచేసెను. అవిడుదల జెందినదానిని డాక్టరు గారు తీసి దట్టముగా ఉష్ణకలిగిన శీతలములో ఉంచెను. ఆఉష్ణస్థితిని ౧౧౩ ఫారన్‌హీట్ ధర్మామీటరు డిగ్రీలవేడిమికి సమ్మానపరచెను. తరువాత ఇంకొక పందికొక్కు గర్భాశయమునందు ఆరసము ఎక్కింగా ప్రవేశపెట్టెను.

మగసంతానము అసాధ్యము

అయితే, ఈవిధముగా ఎంతమాత్రము పరీక్షించినను మగబిడ్డలు పుట్టలేదు. ఇప్పుడీపరిశోధనల వల్లనే తెలిసినదేమనగా ఒక బాధ్యమేమనగా బలహీనలైన స్త్రీలు సంతానము కోరుచో గర్భధారణభారమేమియు లేకుండ సంతానసౌఖ్యమనుభవించవచ్చును. ఈవిధముగా పుట్టు సంతానము అసలుతల్లియొక్క గుణములు కలిగియుండునేగాని, గర్భధారణచేసి పెంచినతల్లియొక్క గుణములను కలిగియుండదు.

జీవితభృతి

ప్రభుత్వముగారి ఫర్మానా ద్వారా, మహారాజా బహదరుగారి ఆజ్ఞానుసారం, మేఘుఖాను సీఖు కి స్వర్గాయి పేర ౩౦ రూ. జీవితభృతి మంజూరు చేయబడెను.

దోరా

సుంకపు శాఖ నాయబుతాసిల్దారు లింగ్సుగూరుకు దౌరాపై ఏగిరని ౨౧-౭-౪౪ రోజున తెలియవచ్చినది.

హైందవ కన్యాపహరణాభియోగ విచారణ

మేజిస్ట్రేటుగారు మహమ్మదీయుల తీర్పునిచ్చిరి

౨౦ ఏప్రిల్ గత సంవత్సరము ఏప్రియల్ నుండి సరిహద్దు రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన ఒక ప్రకటనవలన కొన్ని హిందూవిషయములు తెలియుచున్నవి. ఆరాష్ట్రమందు బానులో మేజిస్ట్రేటుగారి ఎదుట కొందరు మహమ్మదీయులపై మోపబడిన హైందవ బాలికాపహరణాభియోగము విచారణ జరుగుచుండగా, మహమ్మదీయులు అనేకముతో మేజిస్ట్రేటుపై తిరగబడిరట. తర్వాత అరుగబడిన నిందితులు కొందరిని, తమ ఈమాట గోరికి ఆకస్మిక పరిస్థితి యేర్పడెను. ౧౨ ఏప్రిలు నాడు బానులోని ప్రజలు ఆందోళన చేయ మొదలిడిరి. పొలిటికల్ ఏజంటుచెప్పినదానిని మేజిస్ట్రేటు విచారణలో పరులు జోక్యము కలిగించుకొనరాదని హెచ్చరించినను, లెక్కచేయక ౧౨ వ ఏప్రిలునాడు కోర్టుకు నుండి బయలుదేరి ఒకసారి తరువాత పొలీసుల హింసించి పోయిరి. వారిలో కొందరి మాత్రమే పట్టుబడినవారు. ఎక్కువమంది ప్రాణాలు కాపాడుకొనుటకు పారిపోయిరి.

ఆయాత్రికులకు హిందూముసల్మానులు కలహాకారణములు ఏర్పడు ప్రమాదము సివిల్ సైనిక అధికారములు ఉండవలెను. జరిగిన వివరములు ప్రభుత్వ ప్రకటనలో ఉన్నవి.

బాలికల ఉన్నతపాఠశాల

ఉస్మాను జాహి, హైదరాబాదు ౪ వ తేది.

ప్రిన్సిపాలు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పాఠశాలలు విద్యార్థుల వేసవి సెలవులలో తెరిచెదరు.

౨౦ ఏప్రిలు తరువాత హైస్కూలు ప్రస్తుతముగా ప్రవేశపరచుటకు వీలు కల్పించిన ఒక వార్త తెలుపుచున్నారు —

ఈతరగతులు యొక్క నూతనపాఠశాలలు బాలికల కొరకు ఉన్నతపాఠశాల ఆవరణములోనే ఈ నెల ౧౫ వ తేది శుక్రవారమునుండియు ఏర్పాటు చేయబడును. ఫీజు లేదు. కొన్ని తరగతులకు పుస్తకములు సర్కారు సహాయముగా విద్యార్థినులకే ఇచ్చుటకు ఏర్పాటు చేయబడును. రూ. ౨ లు జీతమును ఇయ్యవలసియుండును. అది తరగతులయేర్పాటు ముగిసిన తర్వాత ఇచ్చుటయుండును.

ఈ ఏప్రిలు నెల ౩౦ తేదిలోపలనే పైరుసుముతోకూడా దరఖాస్తులు ఆఫీసుకు చేరవలయును. కొలదిమందికి మాత్రమే అవకాశమున్నది. త్వరపడవలెను అని కోరుచున్నారు.

జీవితభరణములో హెచ్చింపు

మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహదరువారి ఆజ్ఞానుసారము, శ్రీ తెలంగాణ ఉపాధ్యాయుల భార్య పేరుమీద జీవితభరణములో ౧౦ రూ. హెచ్చించి ౩౦ రూపాయలు ఇచ్చుటకు మంజూరు చేసిరి.

గుల్బర్గా రాజకీయ పరిషత్

హైదరాబాదు ౨౧-౭-౪౪

గుల్బర్గా రాజకీయపరిషత్ భోజనశాల మొదలగునవి నిర్మించుటకు గాను గవర్నమెంటు మంజూరు చేయుచున్నది.

జూబిలీహాల్

హైదరాబాదుపట్టణ సర్ఫేఖాస్ సంబంధించిన ఒక చిన్న పర్యటన సందర్భములో టౌన్‌హాలు యొక్క పేర కొన్ని నిర్మాణములు సంవత్సరము నుండి దానికి "జూబిలీహాల్" గా మార్చబడవలయునని ప్రకటించినట్లు తెలియుచున్నది.

జీవితభృతి

మహారాజా కిషన్ ప్రసాదు బహదరువారి ఆజ్ఞానుసారం భూపాలరావుగారి భార్యకు నెలకు ౧౦ రూ. జీవితభృతి ఇచ్చుటకు మంజూరు చేసిరి.

సరస్వతీమందిరము

౧౧-౭-౪౪ హైదరాబాదు పట్టణములో సరస్వతీమందిరము వారి ఆదేశము ప్రకారం ఇంకొకమందిరము నిర్మింపబడును.

ఓరియంటల్

గవర్నమెంటు సెక్యూరిటి

లైఫ్‌అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,

స్థాపితము 1874 — హెడ్డాఫీసు — బొంబాయి

1934 నివేదిక సారాంశము

క్రొత్తగా జారీ అయిన పట్టాలు	రూ	7 62 42 761
సంవత్సరాదాయము	,,	3 14 01 970
అమలులో నున్న పట్టాలు	,,	54 20 38 518
చెల్లించిన క్లెయిములు		16 29 88 814
అభివృద్ధిచేయబడిన నిధులు		15 53 88 843

ఓరియంటల్ యొక్క జాగరణను, ప్రతిభను గురించి తెల్పుటకు తెలంగాణలో లేవాలును. ఈ ప్రసక్తమానులకు చేసినపోలిసి హిందూ దేశము భీమా అనిమిత్తం మీరు జీవితమును భీమాచేయుటకు ఆలసించకుడు.

వివరములకు వ్రాయుడు :—

కావస్జీ జంషెట్‌జీ అండ్ కో.,

దక్కను చీఫ్ ఏజెంట్లు, ఓరియంటల్ లైఫ్ ఆఫీసు, తూర్పుబజారు, పూనా ౧.

డి. టి. ఇట్కూర్, సైతము పనులు చేయు ఏజంటు. ౩౫౨౧ రవిటెన్నిరోడు, హైదరాబాదు. దయం. రామచంద్రరావు, బి. ఏ., యల్. యల్. బి.,

గరత్, సుల్తాన్ బజారు, హైదరాబాదు (దక్కన్)

నైజాం రాష్ట్రమునకు యిన్స్పెక్టరు. ఆర్గనైజరు.

రాష్ట్రములో నైతము పనులుచేయుటకు యితర ఏర్పాట్లు :—

సికింద్రాబాదు, నాందేడు — ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా,

వరంగల్, ఔరంగాబాదు, జాల్నా — సెంట్రలు బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్

కావస్జీ జంషెట్‌జీ అండ్ కో వారి ఖాతాను జమకట్టవలెను,

సింగరేణి కొలరీలు — వి. నాగభూషణం, ఏజంటు, ఓరియంటల్ లైఫుఆఫీసు.

హెచ్. యడ్విక్ జోన్సు, యఫ్. యఫ్. ఎ., ఎ. ఐ. ఎ., మేనేజరు, ఓరియంటల్ బిల్డింగ్సు, బొంబాయి.

రబ్బరుగుణముగలగాజు

రబ్బరువలె సాగెడు గుణముగలదియు, వస్తువులపై పడుచుండుట వీలైనదియునగు క్రొత్త రకపుగాజు (Glass) క్రొత్తగా సైన్సు పరిశోధకులచే కనుగొనబడెను. దీనిని జర్మనీదేశములో రబ్బరుగాజు అని అందురు. వస్తువులను లోపలనుంచి చుట్టి ఒక కిటికీలకు ఉపయోగింపవచ్చును. ఇతరగాజువలె కాకుండా ఇది పగులదు. ఫ్రెంచి వారు ఆరుమాటలలో దాని పై దెబ్బ తగిలి పగిలిపోదని ఈకలను కనిపెట్టిరి. ఒక వైద్యశాలలో ఈవిధముగా ఒక స్త్రీ అంగాంగం నుండి క్రిందపడి అదిపోలేదు. ఇది ఇతరగాజు వలె ముక్కలైపోదని పరిశోధకులు తెలుపుచున్నారు. ఇదివరకు ఉపయోగించబడిన కొన్ని ప్రదేశములలో ఇది బాగుగా ఉపయోగపడుచున్నదని తెలియవచ్చుచున్నది.

హైదరాబాదకోఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటి లిమిటెడ్

మీజీవితమును భీమాచేయించుడు.

ఇది ప్రభుత్వ సహకారశాఖ వారిచే రిజిస్టరు చేయబడినది. ప్రభుత్వ ఉన్నతోద్యోగులు కొందరును, నగర ప్రముఖులు కొందరు ఇందలి కార్యనిర్వాహకులు. మా ఇన్సూరెన్సు సొసైటి సంపూర్ణముగా సహకార పద్ధతుల నవలంబించును. లాభములన్నియు పట్టాదారులలోనే పంచిపెట్టబడును. వివరములకు ఈ క్రిందివారికి వ్రాయుడు.

హెడ్డాఫీసు: ఫత్తేమైదానము

భారతదేశారోగ్యము అధ్వాన్నమైనదిలేదు

ఆంగ్లేయస్త్రీ విమర్శించుట

లండనులో ఇండియా లీగు యొక్క యోజన సభ సమావేశమైనపుడు ఒక సభలో డాక్టరు యడిత్ సమ్మర్‌స్కేల్ అనునామె ఉపన్యసించెను. భారతదేశారోగ్యము చాల హీనస్థితిలో యున్నదనిరి. ఇంగ్లండులో సాధారణముగా ౫౦ సంవత్సరముల ప్రజల యాయుర్దాయముండగా, ఇండియాలో ౨౩ సంవత్సరములే జీవితకాలమని సగటు ప్రసూతి మరణములు హెచ్చుగానున్నవి. అయితే ఆంగ్లేయస్త్రీ ఉద్యోగులలో ఒకరు అభిప్రాయపడిరి. గ్రుడ్డివారలు నూటికి ఎంతమందియో మాత్రమే కనుపించుచున్నారని నూరులక్షణమును, ఇంగ్లండులో చేయుటకు ౧౦ మంది శిశువులు మాత్రమే మరణించుచుండ భారతదేశములో ౧౮౦ మంది మరణించుచున్నారు. ప్రసూతి మరణముల సంఖ్య చేయుటకు ౨౪ రెట్లు ఎక్కువగా నున్నది. ౪ కోట్లమంది నిరుద్యోగులు.

చారిత్రిక యాత్ర

హనుమకొండలో నాలుగుసంవత్సరముల క్రిందట పరిశోధకమండలి స్థాపింపబడినది. దీని కొరకు శ్రీయుతులను శేషాద్రిరమణకవులు చాలకృషి చేయుచున్నారు. కొంతకాలములో నొక ప్రాచ్యలిఖిత గ్రంథాలయముగ తెలుపవలెనని వారియుద్దేశము. ఇందులకు కొన్ని యాత్రలు శిష్యహృదయంగమముగ జరుపవలెనని వారియుద్యమము. ఉపయుక్తము చెలరేగ్చబడినవి. నగరనంగాపురము. వెంటనే నొకయాత్రయు రామవరంవెంటనే నొక యాత్రయు ముగించారు. అయనవోలు యాత్రలు జరిగినవి తుదియాత్ర ఫాల్గునపూర్ణిమకు జరిగిన కొలనుపాక యాత్ర. ఇది యుత్సాహకరముగా, జయప్రదముగా జరిగినదని చెప్ప సాహసించుచున్నాను.

౧౫ అర్దిబెహెష్తునెలబారము హనుమకొండనుండి కొలనుపాక పరిశోధనమునకు నిమిత్తము బయలుదేరితిమి. శ్రీవారు ఎం. వేంకటరమణాచార్యులుగారు మాతో తోడుగా. శ్రీయుతులు కాశీనాథరామేశ్వరరావు వకీలుగారు, బొర్రా శ్రీనివాసరావు బి. యే గారు, నేనును, అంజనేయులు నొక విద్యార్థియు ఖాజీపేటలో రైలెక్కి ఆలేరు పగలు ౧౧ గంటలకుచేరి సాయంకాలమునకు కొలనుపాక చేరితిమి. కొలనుపాక జైనాలయము చలువరాలతో సుందరముగా కట్టబడినది. సాయంకాలము తీరికగా జైనాలయము దర్శించితిమి. చుట్టును విశాలమగు ప్రాకారములు, ధర్మశాలలు, ముందు వైత్రాల ఉద్యానవనము. ఆలయము సర్వాంగసుందరమైనది. శాసనములు గోడలలో బిగింపబడుటచే సురక్షితముగనున్నవి. ఆలయము పూర్తిగా నవీనము. ఇందుగల విగ్రహములు మాత్రము అంధ్రులలో జైనమతము వ్యాప్తి బొందిన కాలమున ప్రతిష్ఠింపబడినవి. పార్శ్వనాథ, ఋషభేశ్వర, శీతలనాథాదివిగ్రహములు సర్వాంగసుందరములైనవి ప్రత్యేకస్థలములందుగలవు. ఇన్నింటికంటె ముఖ్యమైనది మహావీరవిగ్రహము. జైనప్రముఖులలో నీమహావీరవిగ్రహము అత్యంత పురాతనమని చెప్పబడినది. పంచలోహముతో నున్న నిమిరికతలైగల ఈమహావీరవిగ్రహము రమణీయముగనున్నది. ఆలయము ముందుగల తోటలోను, ఆలయమునందును అంతట దొరికిన విగ్రహములు చేర్చబడినవి. ఇవియున్నదియు చారిత్రికవిలువగలవి.

శ్రీ నైవర్మపరిషత్తు ఈసమయమున కొలనుపాక సోమనాథాలయములో జరుగుచుండెను ఆసమయమున మేము ఆలయములోగల నాలుగుశాసనములకు ప్రతులుదీసితిమి. అందొకటి రుద్రదేవ గణపతిదేవుని పుత్రియనియు, చాళుక్యవీరభద్రునిభార్యయనియు చెప్పునది. మిగిలిన మూడు చాళుక్యులవి. అందొకదానిలో ప్రభువనుగ్రహప్రధానియగు కరుమారునాని, కౌశికగోత్రుడునగు తొండపోతుని వృత్తాంతము గలదు. కులకొండబోలుకు వర్ధమానపురంబోలు పూర్వుడు సోమనాథాలయములో గడపగాను, స్తంభముగాను, పీఠస్థానమూలముగను న్న శాసనములు మూడు కనిపెట్టితిమి. అందొకటి గణపతిదేవునిది. మరియొకటి జగదేవవీరమల్లునిది. ఆగడి సైనికులతో, ఆలయాధికారులతో మాటలాడి గోడలలో బిగింపబడినవియు నేలలో పూడిపోవుచున్నవియు నగుశాసనములు దిమ్మెలపయి చేర్చి నిలువబెట్టింప ప్రయత్నించి ఆచటిస్థానికాభిమానులచే వాగ్దానములదీసికొంటిమి.

వీరనారాయణాలయము కొలనుపాకయందు మగలదు అందు నాలుగుశాసనములుగలవు ఒకకోట చాళుక్యులవి, రెండువార ప్రతినిధులవి. వీని ప్రతులు దీసికొని జగదేకమల్ల నిజయస్తంభము, వెరువులోనన్న సోమేశ్వరునిజయస్తంభము, వీరవిగ్రహములు, శిలాద్వారములు, అష్టాదశవర్ణములవారు మతవ్యాప్తికి నిర్మించుకొన్నమఠములు, అందందుగలశిల్పములు, సుర, శుక్ర, శనివారములు పూర్తిగ గ్రామమునందు తిరిగి పరిశీలించితిమి. కొలనుపాక ఏండ్లకాలమున జైనులచేకట్టబడిన యాలయములతో మహోజ్జ్వలముగ నుండెను. ఇచటి వైభవులకు పూజాస్థలముగ సోమనాథాలయము. అంతగా శిల్పము లేకున్నను అనాటి మతవిస్తృతికి యనుకూలమగునంత విశాలమైనది. కాలక్రమమున ఈ యాలయము అత్యంత శిథిలావస్థవచ్చుచున్నది. చుట్టుప్రాకారము కూలినది. ఆలయము నేలలో గొన్నిభాగములు పూడిపోవుచున్నది.

కొలనుపాక సుప్రసిద్ధనగరమని వ్యవహరించుచున్నారు పశ్చిమ చాళుక్యులకొక శాఖ వారికి కొలనుపాక రాజధాని. సామ్రాజ్యత్వస్తుతో పలుమారు రణఘోరసంగరములు జరుగుటచే బోలు, జ్ఞాపకచిహ్నములుగా నెలకొల్పబడిన వీరవిగ్రహములు అడుగడుగునకు గోచరించుచున్నవి. శైవమతాచార్యుడగు రేణుకాచార్య లీగ్రామముననే జన్మించిరనుటకు కొన్ని గ్రంథములందు గలదు.

కొలనుపాకలో పల్లకిలపయి చెక్కిన విగ్రహములు విశేషించి కలవు అన్నిటికంటె ముఖ్యమయినది "ధనమల్లి" వృత్తాంతము. వెంకెరువుకట్టపయి రెండుగజముల వైశాల్యము పదిగజముల పొడవుగల యొకస్థలమున ఎచటనుండి యేమాటపలికినను స్పష్టముగా మారుపలికెడిటుల వినవచ్చును. శ్రోత్రవారు ఇదివిన్నచో చాటున నెవరో మాటలాడుచున్నటులనే గ్రహింతురు. ఈనిర్మాణమునకు ధనమల్లియను దేవతిమసంబంధము కల్పింతురు. ఎట్లైన ఇది సైన్సుపరిశోధకులు కొరకు శోధించి, తత్వమును గనదగిన కొన్ని యంశము.

కొలనుపాకలో మేమున్నంతవరకు అచటి ప్రాచీనశిల్పములు, రాజమందిరపునుగర్తులు, దేవాలయచిహ్నములు, చారిత్రకవస్తువులు చూడలేక విసుగొందితిమి. మా వెంటనున్న నలుగురును చరిత్రతృష్ణ కలవారగుటచే స్వల్పవ్యవధిలో నొనరించిన ఈపరిశోధనము చాల తృప్తికరముగ పరిణమించెను. మరియొకమారు కొలనుపాక దర్శింపవలెను ఆసంపూర్తియగు నాకపరిశోధనముతో అసంతృప్తికరముగు శిల్పసందర్శనముతో వెనుకకు మరలితిమి.

కొలనుపాకలో బహురామియా గ్రంథాలయముగలదు. నిలయస్థాపకులగు గంగరాజు నాథరావుగారు స్థలాంతరమునకు నుండుటచే గ్రంథనిలయము మూయబడినది. కేపటిసంవత్సరాదినుండి గ్రంథనిలయమును పట్వారి నరసింహాచార్యులుగారు ప్రజోపయోగమునకు తెరచుటకు తగిన ప్రయత్నములు చేయగలిగితిమి.

మద్యాల వెంకటేశ్వరరావు శ్రీనివాసరావు

మున్నూరుకాపు ద్వితీయమహాసభ ప్రయత్నములు

౨౨-౨-౧౩౪౫ ఫసలి రోజున పొన్నల రాజయ్యగారి గృహమందు మున్నూరుకాపు స్థాయిసంఘసభ్యులు కొందరు జమగూడి, రాబోవు మున్నూరుకాపు ద్వితీయమహాసభ జరుపుటకు ప్రయత్నములు, పొన్నల రాజయ్య, కంచర్ల నారాయణస్వామి, పోకల నారాయణగార్లను ఎన్నుకొని, సభజరుపుటకు వారికి అధికారమిచ్చిరి.

బిలుకోడులో శ్రీరామనవమి-పీర్లపండుగ

(ఒక విలేఖరి)

బిలుకోడు: ౧౦-౪-౪౫.

గత సంవత్సరమునందువలెనే ఈసంవత్సరముకూడ మొహర్రముల్లో శ్రీరామనవమి తటస్థించినందువలన, శ్రీరామోత్సవములిక్కడ దేవాలయాదరణలోపలనే జరుపబడినవి. ఈగ్రామమునందు పీర్లను నిలువబెట్టలేదు. పోలీసువారెవరుగాని రాలేదు కాని ఇక్కడి గుమాస్తా పోలీసుపటేలు, గుమస్తా మాలీపటేలు, ఉభయులు అన్యులైనను, గట్టినను సరించి గ్రామములో ఎక్కడగాని ఊరేగింపు జరుగకుండ కనిపెట్టియుండిరి. అయినను ఊరిజనులకుమాత్రము పీర్లపండుగలేని ఊరిలో ఇట్టి నిర్బంధములేల అమలుజరుగవలెనని ఆశ్చర్యపడుచున్నారు.

గ్రామాంతరపుపీర్ల యూరేగింపు

ఈ బిలుకోడు గ్రామములో పీర్లులేకున్నను ఇక్కడికి గొల్లచర్ల గ్రామమునుండి దూదేకులము తీవర్లు పీర్లు తెచ్చిరి. అందుపై ఈ గ్రామవాసులు, ప్రభుత్వానుమతికనుండ బయటిగ్రామమునుండి పీర్లను ఎటుల రానిచ్చినారని గ్రామపోలీసు, మాలీపటేండ్లను అడుగగా, అగ్రామాధికారులు, రాకుండా అడ్డగించుటకు తమకేమియు ఆజ్ఞ పంపబడలేదనిరి.

వేషాలు

గొల్లచర్లనుండి పీర్లను ఇక్కడికి ఊరేగింపు తెచ్చినవారలలో మనిషివేషము వగైరా వేషికొన్నవారు లుండిరి ఇట్లు పీర్లపండుగలలో వేషములువేయుటను ౨-౨ రంజాను ౧౩౫౧ హిజ్రి నాటి న. ఫు. వ. నిజాం ప్రభువుగారి ఫర్మానులో నిషేధించబడెనుకదా! మరిఇప్పుడు వచ్చియుండిన వేషగాండ్రనుగూర్చి పైఅధికారులకు తెలియపరచరాదాయని, గ్రామాధికారులను, గ్రామజనులడిగిరి. గ్రామాధికారులు ఫర్మాను అమలువిషయమై తమకేమియు ఆజ్ఞవచ్చియుండలేదనిరి.

ఇప్పుడు ఈగ్రామజనులకు తోచునదేమనగా, మధ్యఅధికారులు ప్రభువుగారి ఫర్మానులనన్నిటిని క్రిందిఉద్యోగులకు తామీలువిషయము తెలుపరో, ఇట్టివి జరుగజాలవని తలచుచున్నారు. పత్రికలలో ఈప్రభుత్వపు ఉత్తరువులు ప్రకటించబడినవి చూపించినను క్రిందిఉద్యోగులు నమ్మజాలకున్నారు.

గ్రాజుయేటుకు మాదిగవృత్తి

పంజాబు విశ్వవిద్యాపీఠము యొక్క గ్రాజుయేటు ఒకడు ఇపుడు జలంధరులో చెప్పులు కుడిచి పాలిషుచేసి జీతము సంపాదించుకొనుటకు ప్రారంభించినాడు. అతడు ఒకదుకాణమునుండి ఇంకొక దుకాణమునకు పోవుచు అక్కడ మేనేజర్ల అనుమతితో పనిచేయుచున్నాడు.

బజారుధరలు

దద్దువైరామనిగారు

(హైద్రాబాదు ఉస్మానుగంజు)

౨౨-౯-౧౩౪౫ ఫ

పల్లా 1కి రు అ

నం ౧ గోధుమలు		,,	౧౫-౧౬
శనగలు తెలాల్యా మొ॥		,,	౧౩౧-౧౩౪
బియ్యము దొడ్డువి క్రొ॥ మొ॥,			౧౨౪-౧౩
,, వానకూరాలు క్రొత్తవి,			౧౮-౧౫
,, డిటో పాతవి		,,	౧౭-౧౯
,, కిచిడీసాంబారాలు క్రొత్తవి		,,	౧౬-౧౬
,, రామసాగరాలు క్రొత్తవి		,,	౧౩౧-౧౩౪
,, డిటో	పా॥	,,	౧౮౧-౧౮౪
,, ఓకాడీలు క్రొ॥		,,	౨౦-౨౧
,, అమర్ సర్ సన్న బియ్యం		,,	౩౫-౪౦
,, సోమతిమూరసన్న బియ్యం		,,	౩౪-౩౭
కందులు	పెద్దవి	,,	౭౪-౯
కందిపప్పు	పెద్దది		౧౩౧-౧౩౪
పచ్చపెసలు		,,	౯౪-౧౦
పెసరపప్పు		,,	౧౮-౧౮౪
నల్లపెసలు		,,	౭౪-౮
మినుములు		,,	౯౨-౯౪
మినప పప్పు			౧౫౪-౧౬
ఉలవలు		,,	౩-౩
జొన్నలు		,,	౮-౯౪
శిర సెనగలు		,,	౧౧౪-౧౧౪
సెనగెలు	క్రొత్తవి	,,	౧౦-౧౦
పుప్పు		,,	౧౨-౧౨౪

నెప్పుడు	,,	౩-౪
పల్లీగింజలు	,,	౬౪-౭౪
ఆలచందలు	,,	౭౪-౭
ఆవుములు	,,	౬౧-౬౪
బటానీలు	,,	౯-౭
తెల్లనువ్వులు	,,	౨౩-౨౮
బెల్లము	,,	౯౪-౧౦౪
ఎఱ్ఱ చక్కెర		౧౩-౧౩౧
తెల్ల చక్కెర శేరంకి		౧౮-౧౮౪
మదరాసు చక్కెర ,,		
వేరుసెనగ చిన్నవి		౧౬౪-౧౭
పసుపు		౧౮-౧౫
మిరప కాయలు క్రొత్తవి		౧౭-౨౦
చింతపండు క్రొ॥ మొ॥		౧౭-౧౯౪
అల్లం 12 శేర్లకు మొదలు		౨౧-౨౪
ఇంగువ 40 శేర్లకు		౪౦-౪౨
ఉల్లిగడ్డ పల్లా 1కి		౩-౩౧
ఎల్లిగడ్డ ,,		౨-౨౧
వేరుసెనగనూనె 12 శే॥		౩౪-౩౪౨
చింతపండు పాతది		౧౦-౧౫
కుసుములు		౭౨-౭౪
కడ్డీనువ్వులు		౧౩-౧౮
అంకెలు		౭౪౨-౯
లంకపప్పు		౧౦౨-౧౦౧
లంకపిండి		౧౧౧-౧౧౪
ధనియాలు మంకిశేరంకు		౧౧-
సోమ ,,		౧౨౪-౧౪
ఆవాలు ,,		౨౧
మెంతులు ,,		౨౧-౨౪
వడ్లు పంకిశేరం ౨౦		
ఆముదాలు		౧౮౧-౧౮౪
వెండి ౧౦౦ తు॥		౫౯-౬౦
బంగారము తు ౧కి		౪౧-౪౧౪
పవనం ,,		౨౬౪-౨౬౪౨
తెడలు పల్లా ౧కి		౭-౭౪
కొర్రలు ,,		౯-౧౦
సాంపు శే॥౪౦		౭-౧౦

అగ్నిప్రమాదములు

కాలిపోయిన స్త్రీమూ ఖమ్ముపైబడుట

[విశేఖరి]

హనుమకొండ, ౫-౯-౪౫ — అంగడిబజారులో యొకతంబాకువాయునికి యొకచిన్న గుడిసె యుండెను. అతడు పగలు సుమారు ౧ గంటకు తనకూతురితో సహా పరుండెను. నిప్పు యెట్లంటుకొనెనో ఎవరికిని తెలియకుండెను. గుడిసె కాలుటచూచి చుట్టు ప్రక్కవారు బయటనుండి కేకవేయనారంభించిరి ఇంతలో యాతడు మేలుకొంచెను కవవలతో నీళ్లుతెచ్చి దానినంతయు జల్లిరి. వస్తువులు కాలి యాతనికి చాలనష్టమాయెను.

౧౭-౭-౪౫ నాడు హన్మకొండలో రాణిబాటకు సమీపమునగల యొకమకానుపు స్త్రీ పిండివంటలు చేయుచుండగా యకస్మాత్తుగా యాయింటికి నిప్పంటుకొనెను ఇంతలోకొందరు ప్రజలుగూడి దానిని జల్లిరిగాని యా నీరు కాలుచున్న వనుకులో పడుటవలన స్త్రీమని చెయుచు యా స్త్రీముఖముపైబడెను, కాని అధికమైన హానియేమాత్రము కలుగలేదు.

ఇప్పటికిని వారిగముపడు కమహీనము రెండు మూడుయిండ్లు కాలుచుసేయున్నవిగాని అధికమైనవష్టమేమియు జరిగినట్లు గానరాదుటలేదు.

రాజప్రతినిధి ఆశీర్వదించిన వీరభట శిబిరము.

౧౨ వ పేజి తరువాయి.

లు (శారదా వైజ్ఞానికాదులు) దేశీయసంరక్షణమున కత్యవసరములే. సంపూర్ణపరిపక్వతను పొందినట్టి ఏ ఒక్కగుణమైననూ యితరగుణముల సహాయ్యకవముకేకుండ మనజాతీయకార్యార్థము విజయవంతము కాలేదు. అందుచేత మనవిద్యావిధానమును పునర్వ్యవహారణ గావించి వివిధ ప్రాంతీయ ప్రత్యేక సుగుణసాంప్రదాయముల సమీకరణము చేయవలసియున్నది. ఈ మూలకముగ మనలో జీర్ణించిపోయిన వర్ణవ్యవస్థను పారద్రోలి జాతికి చైతన్యముకలుగునట్లు చూడవలెను.

మహారాష్ట్రీయులు నిపుణులైన అశ్వికులుగను, మర్కటయుద్ధమందు ప్రవీణులుగను చరిత్రలో ఖ్యాతిగాంచిరి. వీరు శారీరకముగ పొట్టివారైననూ, విశాలవంతమైనఛాతీయు, బలిష్ఠమైనట్టియు రొమ్ముగలవారు. మహారాష్ట్రీయులు, రాజస్థాన పాంచాలయువకులప్రక్కన నిలచినచో పొట్టిగాకనబడి అంత ఆకర్షణీయముగనుండరు.

సి. వి. వైద్యగారు తమచరిత్రలో "శివాజీమునియొక్క శారీరక గాంభీర్యత, ప్రతాపము, భయంకరత్వము పోల్చిచూచినచో అది మహారాష్ట్రీ ని వద్ద లేవు ఇది యే సానిపుణ్యయుద్ధములో మహారాష్ట్రులు ఓడుటకు కారణమని ఆచరిత్రకారుడు చెప్పుచున్నాడు. ఈలోపములను వ్యక్తిగాగమనించియే ఇప్పుడు గ్వాలియర్ లో ప్రతిష్ఠింపబోయెడి భారతక్షాత్ర విద్యాలయములో మహారాష్ట్రీయులవక్షస్థల వైశాల్యతనుమించుపు, వారుపొడుగుగా పెరుగుటకై అవసరమైన వ్యాయామములను నేర్పించుటకు యత్నింపబడును. ఇండియాకువచ్చియాత్రపైవచ్చిన ఆఫ్గన్, తురుష్కుడు, మొగల్, అరబ్బులకు భయంకరస్వరూపము కన్పర

త్వముకలదని వ్రాయబడినచరిత్రనుగాని అజాతులనుగాని నేడుదూషించుటతప్పు. మనము అభయంకరక్రూరత్వముల ఫలములనిదివరలో ననుభవించియుంటిమిగాన యికముందెట్టి విరోధములకు జాగ్రత్తపడవలయును. అజాతులవారు, కోట్ల నివసించుచున్న విశాలదేశములో నామమాత్రసంఖ్యగల సైనికదళములతో వచ్చి భారతఖండమును జయించిరని ఆశ్చర్యముగ చరిత్రలో ప్రకటించుచు ఖ్యాతిగాంచుటకే అట్లు చేసిరి. తరతరములనుండి ఆధ్యాత్మికజిజ్ఞాసకేరిటవిర్పడిన మానసికఛాందసముతో కాలక్షేపము చేయుచుండిన హిందువుల హృదయములో తమయుచ్ఛానుసారమైన ఖడ్గ్రక్రీడతో భయానకభీభత్సములను కలుగజేసిరి. ఆనాడు ఖడ్గమే అఖిలఆయుధముగనుండెడిది. కాని నేడుకాల పరిస్థితులు మారినవి.

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

Vol. 10. | Monday 27—4—1936 | No. 96

రాష్ట్రప్రతినిధి ఆశీర్వదించిన వీరభట శిబిరము.

౧వ పేజీ తరువాయి.


నేను లేకపోయినచో] శారీరక వ్యాయామము లోను, సైనిక విద్యలోను ప్రవీణులుగ తయారు చేయవలెను. ఇంకను నేను సాహసించి చెప్పవలసినదేమనగా గ్రాంథిక విద్య (book education) కొంతకాలము నిర్లక్ష్యము చేసియైనను శారీరక వ్యాయామ, సమర శిక్షణములపై మనదృష్టిని కేంద్రీకరింపకపోయినచో భావిలో అపారమైన కష్టములకు పాలగుదుము.

ఇంక హిందువుల భోజనసమస్యను గూర్చి చెప్పెదము. మహమ్మదీయులు, హిందువులు తినెడి శాకాహారముల నన్నిటిని భుజించుచు నైనా చాపలు, మాంసము, కోడిగుడ్లు తినెదరు. ఈకారణముచేత మహమ్మదీయుల భోజనము మిక్కిలి పుష్టికరమైయుండి వారిశరీరము, రొమ్ము బలిష్టముగ పెరిగి సమరసాహస స్వభావులైయుందురు. లండను విద్యాసంఘ ప్రధాన వైద్యాధికారియైన సర్. జార్జి న్యూమేన్ గారు నిర్ధారణచేయుచు, శారీరక వ్యాయామమును వృద్ధిచేయవలెనన్న చాలినంత పుష్టికరమైన ఆహారమును భుజించుట త్యావశ్యకమనిరి. ఆహారములు సత్వరజస్తమో గుణములని మూడురకములుగ భగవద్గీత చెప్పియున్నది. కాని వాటిని రెండురకములుగ చెప్పవచ్చును. మొదటిది శాంతమును, స్థిరత్వమును, ధ్యానమును వృద్ధిచేయునదిగనుండును. రెండవరకము ఆహారము ఉత్సాహము, శాంతి లేకుండగను, కార్యశూరత్వమును, ఉద్రేకము, సమరాసక్తిని కలుగజేయును. జంతు సముదాయములో చూడుడు ఏనుగ కొండవలె దిట్టమైనను, కొండలవలెనని మంచి బలముకలదై పెద్ద శరీరములో నుండును పెద్దపులి మాంసాహారియై చిన్నదికనుక్కను ఏనుగును అవలీలగ నోడించి చంపవేయగలదు. కనుక హిందువులు శాకాహారమును భుజించవలెనో నిర్ణయించుకోవలెను.

మాంచెస్టరు గార్డియన్ పత్రికలో న్యూ స్టేట్స్ మన్ (?) పత్రికకు సంబంధమైన ఒకవ్యాసములో నిట్లుండెను:—

"వివిధమైన అడవిజాతుల యొక్కయు నాగరకత జాతులయొక్కయు చరిత్రను తిలకించినచో సర్వదా మాంసాహారులు శాకాహారులను జయించుచుందురు. ఇండియాలో బ్రిటిషువారు రాజ్యాధికారమును వహించుటకు కారణము మన సాధారణాహారము మాంసముతో కూడినదికనుకను, హిందూదేశములో పరియున్న ము సాధారణాహారము కనుకను." ఈవిషయమునే కేవలము శాకాహారియైన సి.వి. వైద్యగారు వారిపత్రికలో నిట్లువ్రాసిరి. "ఏకాగ్రమైతే మాంసాహారమును తినుటను నియమములతో ఆధ్యాత్మికులను పాటించుకొనిననే (మరి ఇట్టి సాహసకార్యములను నిలబెట్టుకొనుటను ప్రత్యేక పరిశ్రమలు చేసిన తప్ప) ప్రపంచజాతుల పోట్లాటలలో నెగ్గజాలరు. మాంసాహారము నవరివారికి మరి చిన శారీరక బాధ్యత కాని. మానసిక శక్తిని కాని, మొండి పట్టు కాని సమరసాహసము కాని యుండజాలదు. ఈసందర్భములో భారతీయతమునకున్నత మైన ఆధ్యాత్మిక బంధములకొరకు మాంసాహారము వదలిపెట్టుటచేతనే రాజకీయ స్వాతంత్ర్యము నాశనమైపోగొట్టుకొనిరి." "అహింసా

మహాసభాధ్యక్షులు, ఆహ్వానసంఘ సభ్యులు



సిద్ధాంతము లకలిన హిందూమతము చాల ప్రఖ్యాతికెక్కిన ఆధ్యాత్మికశక్తినిన్నష్టపరచియుండెను. కాని మేస్పర్లుగారు చెప్పినట్లు బౌద్ధమతము ఆధ్యాత్మిక జీవితములో ఔన్నత్యమును తెచ్చియున్నను, రాజకీయరంగములో చిరాయువమును [political death] తెచ్చుటకు కారణమయ్యెను.

జంత్వాహారములో నున్న విశేషవిలువ అది కలుగజేయుస్వభావము [temperament] లో నున్నది. అదికోపమున [anger] కును, క్రోధము [revenge] నకును ఉత్తేజమునిచ్చును. ఈ రెండుగుణములను ఉద్రేకపరచినచో మానవుడు ఒడలుమరచి ఎట్టి భయంకరకార్యమునకైనను సిద్ధపడి కదలిపోవును. "అహింసలేక జంతుబలిచేయకపోవుట మాంసాహారమును విసర్జించుటయను సిద్ధాంతము హిందువుల మనస్సులలో పాతుకొనిపోయి వారికార్యప్రతాపములు నాశనమైనవి. క్షాత్రత్వము లేనిదే శౌర్యము వృద్ధికాలేదు. గిబ్బనుమహాశయుడు వర్ణించినటుల క్రైస్తవమతము రోమనులను శక్తిహీనులనుగ చేసెనని. రోమకసామ్రాజ్యము ధ్వంసమగుటకు అది ఒకకారణము. అటులనే బౌద్ధమత వ్యాపకము, వేదాంతత్వతరులవలనే హైందవ స్వాతంత్ర్యము భగ్నమైనది."

కలుపుకొని చెప్పవచ్చును కాని ఈ హిందూసంఘములో మాంసాహారులెంతమందియున్నా కొలదివ్యక్తులకే కనుక శాకాహారులు సమానసంఖ్యతో నున్నారు. కొందరు పాలు, నెయ్యి కూడ జంత్వాహారములని నిషేధించు తీవ్రవాదులున్నారు. ఆహారవిషయమై ఎవరేవిధముగ వాదించినను అది మన కప్రస్తుతము. ఎవరేయాహారమును భుజించినను సరియే—దినదిన గాంధిని భుజించి నిలువు తాని యూనివర్సిటీ నుసరిమో—దేశసందర్భ, అంగ్లేయను ఆయుధములతో సిద్ధపడగలిగిన కాలము. కాని ౧౨—౧౫ సంవత్సరముల యుఁకవయస్సు శారీరక వ్యాయామము సైనిక శిక్ష అత్యంతావశ్యకములు నిస్సందేహమని సిద్ధాంతీకరింపవచ్చును.

పూర్వకాలమందు అవిరి, పెట్రోలు, విద్యుచ్ఛక్తి లేని రోజులలో ప్రజలు పొలములలో పనిచేయుట, దూరభారములు నడచుట మున్నగు కాయకష్టము చేయుచుండెడివారు. అందుచేత వారికి మంచి దేహపరిశ్రమ యుండెడిది. నేడు పరిస్థితులు మారినవి. అవిరి, మట్టినూనె, విద్యుచ్ఛక్తి-యంత్రములు మున్నగువానితో మనుగు విరామమును లేకుండ మానవునికి సేవ చేయుచున్నవి. అందుచేత దేహదార్ఢ్యతకు నవీనమార్గముల నవలంబింపవలసివచ్చుచున్నది. ఏజాతియైతే వ్యాయామశిక్షణను ప్రోత్సహించి వృద్ధిచేయదో ఆజాతి ధీమాసత్వమునకును, ఐశ్వర్యమునకును పెనుగులాడు ప్రపంచజాతులపోటీలో వెనుకపడిపోవును.

జపాను జర్మనీదేశముల ఉదాహరణములను చూపెదను. జపానుదేశము అంతర్జాతీయముగ వినోదావసరమున శాస్త్రమును నేర్చుకొనెను. వల్లియు. పాల్. అన్సూ "జపానుయొక్క విద్యావిధానము" [హాంబయి అధికారప్రచురణము] లో యిట్లువ్రాసెను: "జపానువారిజాతీయక్రీడలగు జూజుట్సు, కుస్తీ, పెనుగులాటలతో దండులుకట్టుట-వీనిని సమర శాస్త్రీయక్రీడలతో పాటు విధిగా నేర్పెదరు. ఈవిషయమును మీదనే రాబర్ట్సనుస్కార్డుగారు "జపాను ఆధునిక జాతీయాభ్యుదయము" ను గురించి వ్రాయుచు "అన్ని పాఠశాలలలోను విద్యార్థులు ఒకేవిధమైన దుస్తులను ధరించెదరు. ఇందుచేత వారిలో సంఘీయాభిమానము [group spirit] వృద్ధి యగుచున్నది. విద్యార్థులుకూడ సైనికులను పోలియుందురు. అధవాను వారమునకొకసారియైన ప్రతిపిల్లవాడు యుద్ధక్రీడా [కవాతు] రహస్యములు- [drill and military tactics] నేర్చుకొనును, "ఈవిధమైన నిర్బంధ సైనిక శిక్షణవలన యిప్పుడు ఇండియాలో మున్నట్లే ౧౫సం॥ల క్రితము జపానులోయుండిన యుద్ధజాతులు యుద్ధానర్హజాతులు అనెడి విభేదము పూర్తిగా విచ్ఛిన్నమైపోయెను. ఈవిధముగ జపాను యువకులలో సమరోత్సాహమును ప్రజ్వలింపజేసి, ఉద్రేకము సాహసము, సహనము, యుద్ధమునిన ప్రేమ ఏర్పడునట్లు ప్రబోధింపబడెను. తమమతము, రాజు, దేశముకొరకు ప్రాణార్పణము గావింప సిద్ధముగనుందురు. జర్మనీవంటి గొప్పజాతి, తమయువకులకు నిర్బంధ శారీరక వ్యాయామమును, సైనికశిక్షణము ఎట్లు నేర్పుచున్నదో చూడుడు. ఎన్సైక్లోపిడియా బ్రిటానికాలో యిట్లున్నది:—

"సంవత్సరములు గడచినకొలదియు ప్రష్యా సైనికులను తయారుచేయు ఏర్పాటులవలన నిరంతరా [శాశ్వత] భివృద్ధినొందుచున్న యుద్ధఘటులను సిద్ధముచేయుచుండును. మానసిక, శారీరక, విజ్ఞానశిక్షణములవలన, వారుజన్మించిన వర్గమువారికంటె అధికమైనశూరులుగ ఏర్పడుచున్నారు. ఆధునిక పారిశ్రామిక పరిస్థితులలో దేశములో ఎక్కువధనము కలుగజేయుసామర్థ్యము మానవుని సొంతశక్తి ప్రజ్ఞమీద ఆధారపడియుండక కేంద్రీకృతమైన సమూహ సామర్థ్యమువలన ఎక్కువయాభివృద్ధి నొందుచున్నది. వ్యక్తిగతసామర్థ్యమును, సమూహసావస్థ్యముక్రమేణ క్షీణింపజేయుచున్నది. సామూహిక సంస్థలయొక్క ముఖ్యలక్షణములు శారీరకపటుత్వము, మనోదార్ఢ్యతేయువై యున్నవి. ఇవియే సైనికపద్ధతులలోని ముఖ్యాంశములు. ప్రతివ్యక్తియు విధిగా సైనికోద్యోగము (నౌకరి) చేసితీరవలెనను ఏర్పాటులున్నవి. ఈ శిక్షణపొందిన ఉద్యోగావంతరము జాఢ్యములను నిరోధింపగలిగిన ఉక్కు-శరీరములను, చాలకాలము నిలకడగా ఆలోచింపగల మనస్సులను కలిగియున్నారు. సాధారణజనులకన్న యీ శిక్షణము పొందినవారు ఎక్కువకాలమును పని చేయువారుగనున్నారు. శిక్షణపొందినజర్మనువారివర్గములోని వాడికన్న చాలా పాను ఆయుస్సంవత్సరములు, ఆయుర్దాయము హెచ్చుగానున్నది." హిందూదేశములోని వివిధప్రాంతములలో వివిధరకములైన మనుష్యులు వారితత్వములు ఛేదించుచున్నవి. ప్రజలలో వర్గవ్యవస్థ పాతుకొని పోయియున్నకులే వివిధభూములలోకూడ భిన్నభిన్నసాంప్రదాయము లేర్పడిపోయినవి. నర్మదానదిని సరిహద్దుగా తీసుకొని ఉత్తరమునకుపోయినను ఆకృతిలో మనుష్యులు ఎటులో దృఢశరీరులై వైజ్ఞానికముగ తక్కువగయై విశేషమైన యుద్ధపిపాసగలిగియుందురు. నర్మదకుదక్షిణముగ పోయినచో తద్వ్యతిరేకముగ గాంచగలము. ఈహేతువుచే ప్రత్యక్షముగ మాచినచో బంగాళాదేశీయులు మానసికముగ అభండమేధావంతులుగను భాషాశాస్త్రములలో ప్రజ్ఞావంతులై వాచాలకులుగా ప్రకాశించుచున్నారు. మదరాసు రాజధానిలో పుట్టినవారు గణితశాస్త్రములోను వేదాంతశాస్త్రములోను సుప్రసిద్ధులు. గుజరాతులోను మార్వాడులోను కోట్లాదిధనము సంపాదించెడి సహజశక్తిని కలిగియుండి లక్ష్మీపతులుగా ఖ్యాతిగాంచినారు. మహారాష్ట్రుడు ధనవిషయములో నిర్లక్ష్యముగనుండును కాని కార్యవాదములో మదరాసువెంగాలువారికన్న సమర్థుడు. బుద్ధికౌశల్యములో వెనుకబడును. రాజపుత్రస్థానములోని, పంజాబులోని ప్రజలు సహజయుద్ధవీరులు. వారు రణరంగములో తనశత్రువునకు వెన్నిచ్చి పోవుటకంటె ప్రకటింపక మృత్యుదేవత కెదురుగా నిలబడి పోరాడగల మహావీరులు. ఇన్ని గుణములు

౧౦ వ పేజీ చూడుడు.

Printed and Published by B. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad. Editor K. Balakrishna Reddy.